# అయిన వాళ్లు

కు. జానకీరామ్ పట్నాయక్

"ఎందుకూ?......నా కేఁవయిందని ఎక్సరే తీయిస్తామంటున్నారు?"

భయం కొలిపే గొంతుతో కమల అన్నది. మరదలి మాట విని సోమేశ్వరరావు ముఖం చిట్లించుకుంటూ బయటికి వెళ్ళిపోయాడు.

"చూడమ్మా సరోజా! డాక్టరు చెప్పాడని మీ అన్నయ్య అన్నారుగాని లేకపోతే ఇన్నాళ్లూ అనకూడదా?...అయినా ఈవిడగారి స్థితి చూస్తూనే వున్నారుగా? పిల్లా జెల్లా ఉన్న యిల్లాయె!...ఇంకా అసలు సంగతి ఏఁవిటంటే లోకం! దానికైనా జడొద్దా? "ఇదిగో- తమ్ముడు చచ్చిపోబట్టి మరదల్ని ఆ రోగంతో అలా వదిలేశారు" అని మీ పెద్దన్నయ్యగారిని ఆడిపోసుకోరూ?" అని శారదాంబ కొంత జరిగి సరోజిని చెవులో నోరుంచి "ఈ జబ్బు మంచిది కాదమ్మా!......మహా గడ్డుది! అంటుకుంటే ముట్టుకుంటుంది!" అన్నది. సరోజిని తలూపుతూ, మెల్లిగా "నిజఁవే! వేగిరంగా మేలుకుంటేనే కాని మీరన్నట్టు పిల్లలున్న ఇల్లు! ఎలా నవ్వుతుంది మొండికేసుకూర్చుంటే?" అని జవాబిచ్చింది!

తోటికోడలు ఆడపడుచు ఆడుతున్న మాటల్లో కొన్ని కమలకు వినిపించాయి. వెంటనే రెండేళ్ళక్రితం చనిపోయిన పినతల్లి గుర్తొచ్చింది......ఆమె కూడ ఏదో రోగంతో బాధపడ్డది! ఆమె చుట్టుపక్కల కెవరూ వచ్చేవారు కారు! నూరుమూలల కొట్టు గదిలో నులకమంచంమీద పడి ఉండేది! ఆమెకోసం గిన్నె, చెంబూ, తప్పేలా — చివరకు తల దువ్వుకొనే దువ్వెనకూడ ప్రత్యేకంగా ఉండేవి! అప్పటప్పటా చూడొచ్చినవాళ్లు, కొట్టుద్వారం దగ్గర్నుంచే పలకరించి వెళ్ళిపోతుండేవారు! అరగంటకోసారి ఫినైలూ, బ్లీచింగు పౌడరూ ఆ గది చుట్టూరా పోస్తుండేవారు! ఆ త్రోవంట వస్తూ పోతున్న పిల్లలమీద పెద్దలు కసురుకుంటుండేవారు! చివరకామె తగిన దకుతలేక, జీర్ణించి జీర్ణించి చచ్చిపోయింది! ఆ రోజుల్లోనే తను 'ఎక్సరే' పేరు విన్నది!...తిరిగా తనకు ఒంట్లో సుస్తీగానుండేసరికి బావగారి నోటినుంచి ఆ పేరు విన్నది! వినగానే భయంతో కంపించిపోయింది!

"నాకు ఏ ఎక్సరేలూ ఒద్దు! నాకు రోజూ జ్వరం వొస్తుందా ఏఁవిటి? మీదగ్గరున్న థర్మామీటరు మంచిది కాదు. కొస్త ఒంటకితగిలితే చాలు పాదరసం నూరుడిగ్రీలకు దాటిపోతుంది! అయినా నాకిప్పుడేం ముంచుకొచ్చిందని డాక్టరుకు చూపించారు? డబ్బు గుంజడానికని ఆ అభాజనులు లేని పోని రోగాల పేర్లు వల్లిస్తారు! దాంతో మీరూ కొంపలంటుకు పోయినట్లు గాభరాపడిపోతారు! కాగా నేను పూర్తిగా మంచం పట్టిపోలేదే? ఏవో చిన్నా చిటికీపనులు చేసుకుపోతున్నానుగా!...ఈ చేదుమందులు సరిగ్గా త్రొక్కపోవటంవల్లా, రుచికోసం అపథ్యపు వొస్తువులు తినివేస్తుండటంవల్లా ఈ జ్వరమూ, దగ్గూ వొదల్లేదు! అంతేగాని నా కేరోగమూ లేదు! నాకే ఎక్సరేలూ ఒద్దు"

అంతా వింటూన్నట్టు కమల పిచ్చిపిచ్చిగా వాగింది. ఆ పరిస్థితిలో ఏం చెప్పినా, ఎలా చెప్పినా వినేటట్టు లేదని అప్పటికంతా వూరుకున్నారు!

మూడురోజుల తరువాత మాట! కమల మధ్యాహ్నం భోజనం కాజేసుకొని లేచింది! శారదాంబ చిన్నకుమార్తె వెంటనే ఆ ఎంగిలి కంచందగ్గర కూచుని శశితో "అక్కా! పిన్ని కంచంలో వడ్డించవే!" అన్నది. శశి దగ్గరసావున్న తల్లి వేపు చూసింది! అప్పుడు శారదాంబ "ఎందుకే కంచాలు మరిలేనట్టు అంత పెద్దదాంట్లో ఒడ్డించమంటున్నావ్?" అని శశితో "అదిగో ఆ బల్లమీద చిన్న కంచంవుంది. అది తెచ్చి దాంట్లో ఒడ్డించు" అని ఆజ్ఞాపించింది. వెళ్ళిపోతూన్న కమల చెవుల్లో ఆ మాటలు పడ్డవి. ఆమె తిరిగివొచ్చి "ఏఁవండీ అక్కయ్యగారూ! నా కంచంలో పిల్ల ఎప్పుడూ తినలేదా ఏఁవిటి? ఇప్పుడు తింటే ఏఁవయింది?" అని అడిగింది!" అబ్బే! ఏఁవీ కాలేదు. ఇంట్లో చాలినన్ని కంచాలున్నాయిగా!" అని శారదాంబ జవాబిచ్చింది. ఆ జవాబులో గూఢంగా యిమిడివున్న వ్యతిరేకార్థం గ్రహించి మరేమీ మాటాడకుండా కమల వెళ్ళిపోయింది!

ఆ మర్నాటినుంచీ ఆ ఇంట్లో క్రొత్త క్రొత్త యేర్పాట్లు జరుగుతూండటం కమల గ్రహించింది. వంటలయ్యేతడవు శారదాంబ పిల్లందరికీ స్వయాన ఒడ్డించి తినిపించివేస్తున్నది. వంటా పెంటా శశి చూసుకుంటుంది. పిలల్ని స్నానాలు చేయించటం, తలలు దువ్వటం, దుస్తులు తొడిగించటం, టాయిలెట్లు చేయించటం, ఇల్లూ వాకిళ్లూ శుభ్రపర్చటం తలచెడ్డ ఆడపడుచు నిర్వహించుకుపోతుంది! తన సెందులోనూ చేయి కలగజేసుకోనీయకుండా అన్ని ఏర్పాట్లూ చకచకా నడిచిపోతున్నాయ్!

మూడు నాలుగు రోజులు కమల ఎలాగో భరించుకొచ్చింది. కాని తరువాత తమాయించుకో లేకపోయింది! "నాకు క్షయరోగం ముంచుకొచ్చిందనేనా మీ అందరి వుద్దేశాలూ?" అని శారదాంబను నిష్కర్షగా అడిగివేసింది! ఆమె అంత సూటిగా అడుగుతుందని శారదాంబ కలలోకూడ అనుమానించలేదు. అందుకని జవాబివ్వటంలో తడబడిపోయింది! "అబ్బే!...యక్షు...రోగం ... అని ఎవరన్నారు? నీకు విశ్రాంతి చాలా అవసరమని డాక్టరు చెప్పాడట! అందుకనే గాని...లేకపోతే ...ఏఁవయిందని?"

కమల మరి అధికంగా మాట్లాళ్లేదు. ఒక్కటే ఆమెకు బోధపడుతునేవుంది. చూస్తూ చూస్తూ వాళ్లు "నువ్వు క్షయరోగివి. నీ అంటు మాకు పనికిరాదు. నువ్వు మాతో కలిసిమెలిసి వుంటడానికి వీల్లేదు-" అంటారా?

మరో వారంనాటి విషయం! శారదాంబ నవ్వుతూ కమల దగ్గరకొచ్చి వెండి కంచం, రెండు కూరగిన్నెలు, ఒక గ్లాసు చూపిస్తూ "చూడమ్మాయ్ మీ బావగారి పని! ఇంట్లో బోలెడన్ని వెండిసామాను ఉంటుండగా నీకోసమట ప్రత్యేకంగా పురమాయించి చేయింపించుక తెచ్చారు" అని వాటిని మేజామీదుంచివేసి క్షణమైనా నిల్చోకుండా వెళ్ళిపోయింది.

కమల ఏమీ అనలేదు. వాటిని అక్కణ్ణే

కామదహనము

—చిత్రకారుడు: కార్యంపూడి కృష్ణమూర్తి, పేరాల.

వుంచివేసింది! ఆ సాయంత్రం మాత్రం వంటింట్లోనికి వెళ్ళి పిల్లలందరికీ ఒడ్డించి తినిపించింది కథలు చెప్పి నిద్రపుచ్చింది. ఆమె జబ్బర్ది స్త్రీ ప్రవర్తన చూసి శారదాంబ చాలా అసహ్యించుకుంది కాని పల్లెత్తు మాటాడలేదు. ఆనాటిరాత్రి మాత్రం భర్తతో "మీ మరదలి తలబిరుసుతనం రోజుకు రోజూ హెచ్చిపోతున్నది ఎంత దూరంగా వుంచుదామని అనుకుంటే ఆవిడ గారంత దగ్గఱ కొచ్చేస్తుంది! చూస్తే యింటిల్లిపాదికీ యీ రోగం అంటించే ట్లుంది!" అన్నది.

సోమేశ్వరరావు కాస్త సేపూరుకొని ఇలా అన్నాడు. "ఇలాగైతే కష్టంవే! చిన్నపిల్లా చిటికిపిల్లా? ఒంటిమీది కిరవయ్యేళ్ళొచ్చాయికదా తెలుసుకో వద్దూ?...సరే! రేపే వాళ్ల ఘాన్న వుత్తరం రాస్తాను వచ్చి తీసుకుపొమ్మని! కావాల్సొస్తే నెలింటా పదింటా మందు మాకుల కని ఏదో యింత పంపించేయొచ్చు!"

"ఆలస్యం చేసుకుండా రేపే ఒక ఉత్తరం రాసేయండి! ఈపీడ ఎంత వేగిరం ఒదిలించుకుంటే అంత మంచిది."

కమలంటే యిప్పుడింట్లో వాళ్ళందరకూ భయమైపోయింది! ఆమె గదిదగ్గఱ కెవరూ వెళ్లరు! పిల్లలసలామె దృష్టిలోనే పడ్లేదు! వేళ కింత ముద్ద ఎవరో తెచ్చి, వేసి, పోతుంటారు. పిచ్చాపాటి మాటాడ్డానికైనా ఆమె కవకాశం యివ్వలేదు. ద్వారం దాటి బయటికొస్తే కనిపించిన వాళ్ళంతా తలో పని పురమాయించుకొని పోతుంటారు. ఆదరణా, అభిమానంలేని జీవితం ఆమెకు ఎంతో దుస్సహమైపోయింది.

ఒకనాటి సాయంత్రం ఆమె ఎవరితో చెప్పా చేయకుండా వూళ్లోవున్న మేనమామ గారింటికి వెళిపోయింది. వాకిట్లో ఆమెను చూడ్డంతో ఆమె మేనమామా, అతని భార్యా కొయ్యబొమ్మల్లా నిల్చుండిపోయారు! పిల్లలంతా అటూ యిటూ జారుకున్నారు. సభ్యతకు భయపడికాబోలు మేనమామ, రెండు నిముషాలు పోయాక ముందుకువెళ్లి "ఏంవమ్మా ఒకర్తెవూ ఇట్లా వచ్చేశావ్? ఒక రిక్షా అయినా చేయించుకోలేకపోయావా? రా! ఇలాకూచో!" అని వరండాలోని మంచం చూపించాడు. "ఎన్నాళ్ళనుంచో మీ మావయ్యగారను కుంటున్నారు నిన్ను చూసొద్దామని! కాని ఇంట్లో చికాకులు కాలు కదపనియ్యలేదు! పాపం! నీకే విగంగానూ సుఖంలేకపోయింది! ఒకే డాదయినా నిండా కాపరం చేశావో లేదో ఆ పిల్లాడు మంచాలపాలై చివరకు తనదారి చూసుకున్నాడు! పోనీ యేదోరకంగా తనువు చల్లార్చుకుంటావూ అంటే ఈ మాయదారి జబ్బు దాపరించింది! అంతా ఖర్మఫలం!" అని ముసలి కన్నీరు కార్చింది.

మేనమామ, అతని భార్యా ఆడినమాటలు విని కమల తెల్లబోయింది! వాళ్ళకూ తన జబ్బు సంగతి తెలిసిపోయిందన్నమాట! బహుశా లోకంవంతా అలుసుపోయిం

## ★ అయిన వాళ్ళు ★

జబ్బు ఫలానావాళ్ళ చిన్నకోడలికి క్షయ రోగం పట్టుకుందని!

తిరుగా ఆయిల్లాలన్నది. "అయితే అమ్మాయీ! కళ్లలో రక్తం పడుతుందటగా? ఇప్పుడేమయినా తగ్గిందా?"

కమలకు శరీరంనిండా ఆవరాసినట్టయిందామాట వినగానే! ఒక క్షణమైనా అక్కడ ఉండ బుద్ధిపుట్టిందికాదు. చివాల్న లేచి వచ్చినతోవను విసవిసా నడిచి పోయింది.

సరాసరి తనగదిలోదూరి తలుపులు వేసుకొని మంచంమీద పడిపోయింది. వెనక వెనకనే శారదాంబ వచ్చి "ఎక్కడకెళ్లావ్ కమలా? ఇలా నీరసంగా వుంటూన్నప్పుడు ఎందుకు తిరుగుతావ్?" అని అడిగింది.

కమల ఒక్క పుదుటన లేచి కూచొని "వెళ్లండి! నాదగ్గఱ కెవరూరావొద్దు! నేను క్షయరోగిని! నా నోట్నుంచి గుక్కలు గుక్కలుగా రక్తం పడుతూంది! నాది అంటురోగం! నా ఊపిరినుంచివచ్చే పురుగులు మీ అందరిలోనూ ప్రవేశిస్తాయ్! మీకు నారోగం పట్టుకుంటుంది! వెళిపోండి" అని పిచ్చిదానిలా కేకలు వేసింది. శారదాంబ మరేమీ అనకుండా మెల్లిమెల్లిగా అడుగులు వేసుకుంటూ బయటికొచ్చేసింది!

కాస్సేపయాక సోమేశ్వర్రావు వెళ్లాడు. కమల తలగడలో ముఖం దూర్చుకొని వెక్కి వెక్కి ఏడుస్తుంది! అతను ఒక నిముషం ఆగి శాంత స్వరంతో యిలా అన్నాడు. "నీ ఒంట్లో బావుండనప్పుడు ఎందుకటూ ఇటూ తిరుగుతావ్? నీకు విశ్రాంతి ఉండాలనీ, మనసు బేజారు పెట్టుకోకూడదనీ, ఎక్కువ మాటాడరాదనీ, ఎప్పుడూ వుత్సాహంతో వుంటుండాలనీ డాక్టరు చెబుతున్నాడు. అందుకని ప్రత్యేకంగా ఈ యేర్పాట్లు చేయించడమైంది! చికాకు లేకుండా ఉండేందుకు పిల్లల్ని రానివ్వలేదు! పిల్లకు నువ్వు కొండంత అర్థం తీసుకొని బేజారు పడిపోతున్నావ్! ఇదేమీ బాగులేదు! నువ్వింకా చిన్నపిల్లవు కావు! నీ శరీరం సంగతి నువ్వు చూసుకోవాలిగాని నీవెంట ఎంతకని కనిపెట్టుకూచుంటారు? అనవసరంగా మనసు పాడుచేసుకుంటే ఏం లాభం? కర్మలో ఎంతవుంటే అంతేగాని ఇలా రవ్వారట్టూ చేసుకూచుంటే ఏం బావుంటుందో ఆలోచించు! ... ఎవరేమన్నా పట్టించుకోకుండా రెండురోజులో ఏకే

"నాన్నా! నీకో మాట చెప్తాను కాని అమ్మతో అనకుండా వుంటావా?"

"ఏమిటమ్మా; చెప్పు!"

"ఏంలేదు నాన్నా—అమ్మకి పిల్లలపెంపకం బొత్తిగా తెలియదు."

"అదేమిటమ్మా, అల్లాఅంటున్నావు?"

"లేకపోతే ఏమిటి నాన్నా—నిద్రరాకముందే పడుకోమంటుంది. మెళుకువ రాకముందే లెమ్మంటుంది!"

* * *

"ఇంతకీ ఆ మస్తాన్గాడి చేతివేళ్లు ఎందుకు కత్తిరించుకుపోయాయంటావ్!"

"ఏముందీ. వాడు చేతిని తీసుకుపోయి గుర్రంనోట్లో పెట్టాడు."

"ఎందుకూ?"

"ఆ గుర్రానికి పళ్లు ఎన్ని వున్నాయో చూద్దామని."

"ఊఁ! పెట్టితే ఏమైందంటావ్?"

"ఆఁ! ఏమైందీ—వీడికి వేళ్లు ఎన్నివున్నాయో చూద్దామని ఆ గుర్రం నోరు టక్కున మూసేసింది."

## రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు ఈ క్రింది అంశాలను గమనించ ప్రార్థన.

ప్రచురించని వానిని తిప్పిపంపగోరే వారు బుక్ పోస్టుకు అవసరమైన స్టాంపులను, రచనలూ, చిత్రాలూ, ఫొటోలతోనే చేర్చిపంపాలి.

బుక్ పోస్టుకు అణా స్టాంపుకు తక్కువ కాకుండా పంపాలి.

రచనలను కాయితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిపంపాలి.

ఫొటోలు కనీసం కార్డు సైజులో వుండాలి. నెగటివ్‌లు స్వీకరించబడవు.

చిత్రాలు ఇండియన్ ఇంకుతో వేసిపంపాలి. రంగుల చిత్రాలు స్వీకరించబడవు.

ప్రచురణ విషయాన్ని వెంటనే తెలియచెయ్యడం కష్టం.

నిరాకరించబడిన రచనలను తిప్పి పంపడానికి మాకు కనీసం ఒక మాసమైనా వ్యవధి అవసరం. ఫొటోలు, చిత్రాల విషయంలో యింకా ఎక్కువ వ్యవధి కావలసివుంటుంది.

ప్రచురించే వానిని గురించి ప్రచురించే ముందు మాత్రమే తెలియపరచగలము.

మాకు పంపిన రచనలను, ఫొటోలను, చిత్రాలను గురించి మా కార్యాలయం నుంచి ఎవ్విధమైన సమాచారమూ అందనిదే, వాటి ప్రతులను యితర పత్రికలకు పంపవద్దని ప్రార్థన.

రచయితలూ, చిత్రకారులూ, సహృదయంతో సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు.

"కుర్చీలు విరిగిపోతే
కూర్చోడం మానవట్లు కొత్తరచనలన్
కూర్చేడి శక్తి నశిస్తే
చేర్చెద నొకయింత చెత్త సిరిసిరి మువ్వా!"

అని మును చెపుడో శ్రీశ్రీ
ధ్వనించెగానీ, హుషారు వార్తలు వైతో
పనికట్టుకు పదిపేజీ
ల నింపిన శివ! శివ! పతితలను చంపడమే.

నా కుర్చీ విరిగినచో
ఏ కుర్చీవైన చాలు, ఎంచేతంటే,
నాకంతం విడు చేసు
ర్చీ కనపడినా కలం కుషీగా ఉంటే.

ఈ వారం తలభారం!
ఏ పేజో రాయబోయి ఏదో రాస్తే
భావాలు తీర్థమై పో
గా వర్షు ప్రసాదమాను కనుక సమస్తే!

పట్టావూ అంటే పెద్దడాక్టరు గారికి చూపించి ఉన్న ఆ కాస్త అనుమానం తీర్చుకోవడ మౌతుంది!"

బావగారిమాట చెవిని పడగానే ఆమె లేచి, బీరువామూలకుపోయి అంతా విన్నది. ఏమీ బదులాడకుండా తలదించేసుకుంది!

ఆ రాత్రంతా ఆమెకు నిద్ర పట్టలేదు. సగంరాత్రయేసరికి లేచికూచుంది. నుదురూ, శరీరమూ వేడిగా వున్నట్టనుభవించింది. గొంతులో ఏదో వుండ చుట్టుకున్నట్టుంటే గట్టిగా దగ్గింది! కఫం బయటికొచ్చింది! దీపంవెలుగులో చూసింది! అందులో ఆమె కేమీ కనిపించలేదు! కాస్త ఎఱ్ఱజీరయినా ఆమె కందులో కనిపించలేదు! మనసుకు కాస్త వూరట కలిగింది! చేతులుకడుక్కొని దీపంఆర్పి ప్రక్కమీద వాలిపోయింది!

మర్నాటి వుదయం శారదాంబ ఒక వుత్తరం ఆమె కందిస్తూ "నువ్వెల్నెవో నువ్వు పరాయివాళ్లుగా చూస్తున్నావు! మీ నాన్నగారేం రాశారో చూడు!" అని వెళ్లిపోయింది.

ఆ వుత్తరం సోమేశ్వర్రావు పేర వ్రాసి ఉంది.

"ఉభయకుశలోపరి! మీరు రాసిన ఉత్తరం అందింది. కమల స్థితికి విచారిస్తున్నాం! దాన్నిక్కడకు తీసుకురావటాని కేమీ అభ్యంతరం లేదు. కాని ఇది ఉత్త పల్లెటూరు! మందూ మాకూ యిచ్చేవాళ్ళు లేరు! అంతా నాటువైద్యం! ఇది మీకు తెలియందికాదు. కనుక దాన్నక్కడుంచే తగిన యేర్పాట్లు చేయకోరిక! ఇంటివగ్గఱ కన్నా ఆస్పత్రిలో చేర్పించటమే అన్ని విధాలా మంచిది. ఇలా రాశానని వేరే విధంగా తలంచరని అనుకుంటున్నాను. వీలయినంత త్వరలో మందు ఖర్చులకు ఏమయినా పంపిస్తున్నాను.

వెంకటేశ్వర్లు."

అది చదివి కమల కుప్పపెట్టున కూలిపోయింది. కన్నతండ్రే యిలాంటి వుద్దేశం కనబర్చినప్పుడు మిగిలినవాళ్లెలా ప్రవర్తిస్తారు? నిజంవాడుకోవాల్సొస్తే ఆ కన్నవారికన్నా ఈ అత్తవారే లక్షరెట్లు నయం!

మర్నాడు సోమేశ్వర్రావు మోటారు తెప్పించి వాకిట్లో ఉంచినాడు. కమల పల్లెత్తు మాటాడకుండా వెళ్ళి అందులో కూచుంది. పెద్దాసుపత్రిలో మెడికలాఫీసరు టి బి. స్పెషలిస్టు, లేడీ డాక్టరు ఆమెను పరీక్షించారు! ఎక్సరే తీసి ఇంటికి పంపించి వేశారు.

మూడోనాటికి ఫొటోలొచ్చాయి! సోమేశ్వర్రావు శారదాంబలు ఆతృతతో వాటిని చూశారు! కమలకూడ అక్కడే వుంది! రెండు నిముషాలు పరీక్షించాక సోమేశ్వర్రావు వాటిని కమల కందించి తల దించివేశాడు!

"ఫొటోల దిగువ ఏంవిటి రాసివుంది?" శారదాంబ ప్రశ్నించింది.

"నథింగ్ స్పెషల్ ఫౌండ్" అని అతను మెల్లగా అన్నాడు.

"అంటే?" తిరుగా శారదాంబ అడిగింది!

"జబ్బులో విశేష గుణంలేదు. మామూలు దగ్గు - జ్వరమూను." అని అతడు బయటికి వెళిపోయాడు!

'లోకం పోకడ ఇలానే వుంటుంది కాబోలు' అనుకొని కమల శాంతిపూర్వకంగా నిట్టూర్చింది.

★

## సవరణ

గతవారం సంచిక 10-వ పేజీలో ప్రచురించబడిన 'తోడు దొంగలు' అను ఫోటోను పంపినవారు వి. తంబి గారు కాదనీ, న్యూఢిల్లీనుంచి శ్రీ టి. జగన్నాథాచార్యగారు పంపారనీ గుర్తించ ప్రార్థన. —సం.